నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

మంగళవారం 14, నవంబర్ 2023 పేజీలు: 04




## తొర్రూరుకు సీఎం కేసీఆర్ రాక

తొర్రూర్ (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 13:

రాబోయే అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మిగతా 2లో..

## ఎమ్మెల్యే గువ్వలపై







# మళ్లీ రాళ్ల దాడి

- కుమ్మరంపల్లిలో ప్రచారం చేస్తుండగా కాంగ్రెస్ గూండాల దాడి
- మరోసారి గువ్వల చేతికి గాయం..

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్:

కాంగ్రెస్ రౌడీ ముకలు, గుండాలు ఓడిపోతామనే భయంతో అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజును టార్గెట్ చేసుకొని 10వ తేదీన అచ్చంపేట పట్టణంలో ముఖంపై గాయపరిచి ఒక్కరోజు హైదరాబాదులో చికిత్స పొంది మళ్లీ ప్రచారంలో సోమవారం అమ్రాబాద్ మండలం కుమ్మరోనిపల్లి గ్రామంలో రాత్రి ప్రచారం నిర్వహిస్తుంటే జీర్ణించుకోలేని కాంగ్రెస్ అల్లరి ముకలు గుంపులో రాళ్లు విసరడంతో గువ్వల బాలరాజు చేతిపై మరోసారి గాయం అయింది. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ అల్లరి ముకలపై తీవ్రంగా ఖండించారు. దమ్ము ధైర్యం ఉంటే ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛగా ఓటు వేసి నాయకుని గెలిపించుకోవాలి కానీ, ఇలాంటి చిల్లర మల్లెరా దాడులకు పూనుకోవడం మీకు సిగ్గుగా లేదని విమర్శించారు. ఈనెల 30వ తేదీన నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పి తీరుతారని ఘాటుగా ప్రశ్నించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ వంశి కృష్ణ ఓడిపోతామనే భయంతో తన కాంగ్రెస్ అనుచరులతో దాడికి పూనుకుంటున్నారని మండిపడ్డారు. మీ పతనం అంతం మొందించడానికి మరో 17 రోజులు ఉందన్నారు.





## రేవంత్ రెడ్డి సమక్షంలో పాలకుర్తి నుంచి

# కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

పాలకుర్తి (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 13:

నియోజకవర్గ కాంగ్రెస్‌లో చేరికల పర్వం జోరుగా సాగుతోంది. సోమవారం పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌కు చెందిన చాలా మంది నేతలు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. హైదరాబాద్ లోని రేవంత్ రెడ్డి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన పలువురు సర్పంచులు, ఎంపిటీసీలు, ఉప సర్పంచులు, ఇతర ముఖ్య నేతలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మిగతా 2లో..

## రాజకీయాలు చేయాలంటే ప్రజల

# మన్ననలు పొందాలి

- ఇది త్యాగాల గడ్డ-ఫ్యాక్షనిజానికి తెరలేపుతున్న కాంగ్రెస్ నేతలు
- పథకం ప్రకారమే నాపై దాడి చేసిన కాంగ్రెస్ రౌడీమూకలు
- అచ్చంపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు

2లో..



# తొర్రూరుకు సీఎం కేసీఆర్ రాక

(మొదటి పేజీ తరువాయి..)

మాట్లాడుతూ.. ఈనెల 14న తొర్రూర్ పట్టణంలోని మహబూబాబాద్ రోడ్డులో గల ఆర్యభట్ట స్కూల్ సమీపంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభకు సీఎం కేసీఆర్ వస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఈ బహిరంగ సభకు వివిధ గ్రామాల నుండి 70 వేల నుండి 80 వేల వరకు జన సమీకరణ చేసి ఈ సభను విజయవంతం చేయా లని వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ముఖ్య నాయకులకు సూచించారు. అంతేకాకుండా ఈరోజు ప్రతిపక్ష పార్టీలు సాధ్యం కానీ పథకాలను ప్రవేశపెడతా మని ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారన్నారు. గతంలో వంద సంవ త్సరాల నుండి చేయలేని పనులను ఇప్పుడు చేస్తామని కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి మాటలను చెబుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీకి నిత్యం పదవుల గొడవలే తప్ప ఏనాడు ప్రజాసంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎక్కడికి వెళ్లినా ఏ చోట విన్న కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకం అందని ఊరే లేదు, అభివృద్ధికి నోచుకోని తండానే లేదన్నారు. మీ ఆశీర్వాద బలం తోనే ఎమ్మెల్యేగా గెలిచా మంత్రిగా నిలిచా నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంగా అభివృద్ధి చేసి చూపించా తొర్రూర్ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దా, పంచాయతీరాజ్ శాఖకు ఎన్నో అవార్డులు తీసు కొచ్చి తెలంగాణ రాష్ట్రా నికి నన్ను గెలిపించిన నియోజకవర్గ అభిమాన పాత్రులకు ఎంతో పేరు ప్రతిష్టలు తెచ్చానన్నారు . మళ్లీ ఆశీర్వదించి గెలిపిస్తే నీ కొరకు మిగిలి ఉన్న పనులను కూడా పూర్తి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి, తొర్రూర్ పట్టణ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు,జడ్పిటిసి మంగళంపల్లి శ్రీనివాస్, ఎంపీపీ తూర్పాటి అంజయ్య, మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, వైస్ చెర్మన్ జినుగు సురేందర్ రెడ్డి పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ లింగాల వెంకట్ నారాయణ గౌడ్, స్థానిక కౌన్సిలర్లు కర్నె నాగరాజు బిజ్జాల అనిల్- మాధవి, దొంగరి రేవతి శంకర్. మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, తొర్రూరు పట్టణ అధ్యక్షులు రామిని శ్రీనివాస్, కుర్ర శ్రీనివాస్ రావిశెట్టి వెంకన్న, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి సమక్షంలో పాలకుర్తి నుంచి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

(మొదటి పేజీ తరువాయి..)

పార్టీలో చేరినవారిలో నెమురుగొమ్ముల ప్రవీణ్ రావు, చిలువేరు కృష్ణమూర్తి, సోమయ్య, యాకస్వామి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లా డుతూ.. పార్టీలో జాయన్ అయినవారికి సముచిత గౌరవం కల్పిస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వారందరిని అన్ని విధాల చూసుకుంటామని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లు ఝాన్సీరెడ్డి తెలిపారు. ఎర్రబెల్లి దయాకర్ రావు ఎన్ని కుట్రలు పన్నినా యశస్విని రెడ్డి నామినేషన్ కు ఆమోదం రాకుండా అడ్డకోలేకపోయారని అన్నారు. ఎన్ని కుయుక్తులు పన్నినా కాంగ్రెస్ అభ్యర్థి విజయాన్ని ఎర్రబెల్లి అడ్డుకోలేరని అన్నారు. ఎన్నికలకు తక్కువ గడువు ఉందని, యశస్విని రెడ్డి విజయం కోసం ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా పని చేయాలని సూచించారు.

# ఎస్సీ, ఎస్టీ అధ్యాపకుల సంఘం సంయుక్త కార్యదర్శులుగా నర్సయ్య, శివరామకృష్ణ

**తొర్రూర్ (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 13:**

ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా సంయుక్త కార్యదర్శులుగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ఉబ్బని నర్సయ్య,చెన్నమల్ల శివరామకృష్ణలు నియమితులయ్యారు. ఈ మేరకు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు బరిగెల నారాయణ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమం కోసం, వారి సమస్యల పరిష్కా రం కొరకు చిత్తశుద్ధితో పనిచేస్తామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సర్వతోముఖా భివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. మాపై విశ్వాసం ఉంచి వరంగల్ ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు నారాయణ, ఇతర రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



## రాజకీయాలు చేయాలంటే ప్రజల

# మన్ననలు పొందాలి

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ నవంబర్ 13:**



అచ్చంపేట త్యాగాల గడ్డగా ఉండేదని నేడు రాజకీయాల పేరుతో కాంగ్రెస్ వాళ్లు ఫ్యాక్షని స్టులుగా మారి నాపై కావాలనే ఒక పథకం ప్రకా రం దాడి చేయడానికి కాంగ్రెస్ రౌడీ ముకలు దాడికి దిగడం తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. సోమ వారం పట్టణంలోని టీచర్స్ కాలనీ ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ.. ఈ నెల 10న నేను నామినే షన్ వేసిన సందర్భంగా తరలివచ్చిన గులాబీ శ్రేణులను చూసి నాపై దాడికి పురకొల్పిన కాంగ్రె స్ అభ్యర్థి వంశీకృష్ణ పై తీవ్రంగా మండిపడ్డారు. అచ్చంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, జిల్లా పార్టీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ కావాలనే ఉద్దేశంతోనే వీధి రౌడీలతో, గుండాలతో దాడి చేయడం జరి గిందన్నారు. మా ఫోటోగ్రాఫర్లను విచక్షణ రహి తంగా కొట్టడం, వీడియో గ్రాఫర్ల వాహనాన్ని ధ్వంసం చేయడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇప్పటికీ ఇద్దరు ఆస్పత్రిలోనే చికిత్స పొందుతున్నారనీ ఇలాంటి దాడులు అచ్చంపేటలో మంచిదని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులారా, యువకుల్లారా, అభిమానులారా ఎవరు కూడా సహనం కోల్పోవద్దనీ నాపై దాడి చేసిన కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పి తీరాలని పిలుపునిచ్చారు. కాంగ్రె స్ అభ్యర్థి, జిల్లా అధ్యక్షుడు వంశీకృష్ణ ఒక వీధి రౌడీలా నాపైకి రాళ్లు విసరడం శ్రేయస్కరం కాద న్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిస్తూ ప్రచారంలో నిమగ్నం కాండీ ముచ్చటగా మూడవ సారి అచ్చంపేటలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం, ముఖ్యమంత్రి సీఎం కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ రౌడీలు, గుండాలు ఓడిపోతారనే భయంతో దాడులకు పాల్పడుతు న్నారని, దాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్ వాళ్లకు ఈనెల 30 తేదీన ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలన్నారు బీఆర్ఎస్ కార్యకర్తలు సహనం పాటించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ దాడినీ అచ్చంపేట నియోజకవర్గం ప్రజలు గమనిస్తున్నారనీ నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ఓటు ద్వారా కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పాలని అచ్చంపేట ప్రజానీకాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు మనోహర్, మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అరుణ, మున్సిపల్ మాజీ చైర్మన్ తులసి రామ్ నాయక్, అచ్చంపేట మండల పార్టీ అధ్యక్షుడు పర్వతాలు ముదిరాజ్, బల్మూరు ఎంపీపీ వేనేపల్లి అరుణ, జడ్పిటిసి లక్ష్మి వెంకట్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# శ్రీ సోమేశ్వర స్వామికి వెండి పాణవట్టం తొడుగు సమర్పణ

**పాలకుర్తి (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 13:** మండల కేంద్రంలోని స్వయంభువు శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి వారికి సుమారు 3 కేజీల 500 గ్రాముల వెండి పాణవట్టం తొడుగును భక్తులు సమర్పించినట్లు ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న తెలిపారు. సోమవారం పాలకుర్తి కి చెం దిన భక్తులు రామగిరి.నాగరాజు, స్రవంతి, జనగామ కు చెందిన పబ్బ. నాగేశ్వరరావు, అన్నపూర్ణ, ముప్పారపు.రాములు, హైమావతి, అయిత. శ్రీనివాస్, అన్నపూర్ణ దంపతులు స్వామి వారికి సుమారు రూ.2,50,000 విలువైన సుమారు 3 కేజీల 500 గ్రాముల వెండి పాణవట్టంతొడుగు ను సమర్పించినట్లు ఆలయ ఈవో తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీలకు మునిగలవీడు విద్యార్థులు

■ ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయ బృందం

**నెల్లికుదురు (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 13:**

మండలంలోని మునిగలవీడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రాధనోపాధ్యాయురాలు ఎన్. స్వప్న, డ్రాయింగ్ ఉపధ్యాయుడు దొరపల్లి రాజేష్ లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల హైదరాబాద్ లో కేంద్ర ఇంధన వనరులు శాఖ ఎన్ టిపిసి ఆధ్వర్యంలో వీ ఆర్ ఫ్రూ ప్లానెట్ పీపుల్,లైఫ్ -లైఫ్ స్టైల్ ఆఫ్ ఎన్విరాన్మెంట్' అనే అంశాలపై నిర్వహించిన పోటీలలో పాఠశాలకు చెందిన విద్యార్థులు ధనుష్,ఎమ్. ప్రవీణ్ కుమార్ జిల్లా స్థాయి చిత్ర లేఖన పాల్గొని మంచి ఉత్తమ ప్రతిభ కనబర్చి ఈ నెల 16న హైదరాబాద్ లో నిర్వహించే రాష్ట్రస్థాయి చిత్రలేఖపోటిలో పాల్గొం టారని తెలిపారు.సుమారు 15 వేల పెయింటింగ్స్ లలో పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థుల చిత్ర లేఖనం ఎంపిక కావడం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా డ్రాయింగ్ ఉపాధ్యాయుడు దొరపల్లి రాజేష్ ని ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయ బృదం, గ్రామస్తులు అభినందంచారు. ఈ కార్యక్ర మంలో రామ్మోహన్ రెడ్డి, సత్యనారాయణ, మోహ నా చారి,సుదర్శన్ రామస్వామి, సలీం, నాగరాజు, భవాని, సునీత, కిరణ్, వీరేశం, ఉపాద్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఎర్రబెల్లి గెలుపునకు సైనికుల్లా పని చేయాలి

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 13:

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పాలకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల పనిచేయాలని ఆ పార్టీ నాయకులు తొర్రూర్ మున్సిపాలిటీ వైస్ చెర్మన్ జినుగు సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం తొర్రూర్ పట్టణ కేంద్రం లో 12 వార్డు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంకరబోయిన యాకయ్య అధ్యక్షతన ఎన్నికల ఇంచార్జి రాపాక శేఖర్ సమక్షంలో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టాలాన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ హయంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని చెప్పారు. మంత్రి ఎర్రబెల్లి పాలకుర్తి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఎర్రబెల్లి కి భారీ మెజార్టీయే లక్ష్యంగా కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని దిశానిర్దేశం చేశారు..ఈ కార్యక్రమంలోమహిళా అధ్యక్షురాలు బల్న జ్యోతి, కొండ దమయంతి యూత్ కో కన్వీనర్ చింతల ఉపేందర్, ప్రచార కార్యదర్శి పెండం వెంకన్న, వార్డు సభ్యులు శంకరబోయిన శ్రీను, బాధ యాకయ్య, మన్నూరు యాకయ్య, వజ్రాల సుమలత తదితరులు పాల్గొన్నారు.









# ఘనంగా దీపావళి సంబరాలు

తొర్రూర్ (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 13:

**కులమతాలకు అతీతంగా..** చిన్నాపెద్ద తారతమ్యం లేకుండా ఆనందోత్సాహాల నడుమ కష్టాల చీకట్లు తొలగించి సుఖాల వెలుగులు ప్రసాదించాలని కోరుతూ ఉత్సాహంగా దీపావళి పండుగను మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఇంటిని దీపాలతో అలంకరించి లక్ష్మీదేవికి స్వాగతం పలికి అష్ట ఐశ్వర్యాలు ఉండాలని కోరుకుంటూ భక్తి శ్రద్ధలతో పండు గను జరుపుకున్నారు. దానిలో భాగంగా మండలం లోని పలు దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. పట్నం, పల్లె అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పండుగ వాతావరణంలో గడిపారు.మండలం కేంద్రం లోని ప్రతి ఇల్లు దీపాల వెలుగులతో కనిపించింది. చివరగా టపాసులు కాల్చి

